క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

పట్టుదలతో విజయం సాధించాలి

ఏటూరునాగారం, ఆగస్టు 4: యువత పట్టుదలతో క్రీడల్లో విజయం సాధించాలని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను ఏఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఐ శ్రీనువాస్, ఎస్సైలు తాజుద్దీన్, రమేశ్, సీపీఎం నాయకులు దావూద్ పాల్గొన్నారు.

వెంకటాపురం(నూగూరు)లో..

వెంకటాపురం(నూగూరు):యాంటీ డ్రగ్స్ క్యాంపేన్‌లో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను సీఐ కుమార్ ఆదివారం ప్రారంభించారు. సీఐ మాట్లాడుతూ యువత దృష్టి చెడు అలవాట్లు, మాదకద్రవ్యాల వైపు కాకుండా క్రీడల వైపు మరల్చాలనే ఉద్దేశంతో ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సై తిరుపతిరావు, డీఎస్పీ ప్రశాంత్, పీడీలు సత్యనారాయణ ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. మండల కేంద్రం లో యాంటీ డ్రగ్స్‌పై యువతకు ఆదివారం అవగాహన కల్పించారు. డ్రగ్స్ నిరోధించాలని సూచిస్తూ పోస్టర్లను విడుదల చేశారు. ఏఎస్పీ మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఉన్నట్లు సమాచారం ఇవ్వాలన్నారు. సీఐ శ్రీనువాస్, ఎస్సైలు తాజుద్దీన్, రమేశ్, సీపీఎం నాయకులు దావూద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మృత దేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

గణపురం, ఆగస్టు 3 : మండలంలోని ఉమ్మడి కొండాపూర్ పంచాయతీ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు సీతా రాంపూర్‌నకు చెందిన గంధం ఒదాకర్ తండ్రి బక్కయ్య ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, భూపాలపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ నర్సింహారావు, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, కొండాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, సీతారాంపూర్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్, ఉపాధ్యక్షుడు శివరాత్రి గణేశ్, భద్రయ్య, నాయకులు లక్ష్మీనారాయణ, కిష్టస్వామి, విజేందర్, అశోక్, ఐలయ్య పాల్గొన్నారు.

రహదారిపై బురద తొలగింపు

'నమస్తే' ఎఫెక్ట్

రహదారిపై మొరం పోసి పూడ్చేసిన గుంత

మహదేవపూర్, ఆగస్టు 4 : మండలకేంద్రంలోని శివాజీ చౌక్ ప్రధాన రహదారిపై ఉన్న మురుగు నీరు, బురదను జీపీ పారిశుధ్య కార్మికులు ఆదివారం శుభ్రపర్చారు. 'ప్రధాన రహదారిపై మురుగు నీరు' అనే శీర్షికన ఈ నెల 3న నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రహదారిపై నీటిని తొలగించారు. గుంతలను పూడ్చి శుభ్రం చేయించారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

పెన్నులను పంపిణీ చేస్తున్న నాయకులు

కృష్ణకాలనీ, ఆగస్టు 4: ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో ఘనంగా జరుపుకున్నారు. అసోసియేషన్ నాయకులు, సభ్యులు పెన్నులను బహూమతిగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ అసోసియేషన్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు గన్నారపు రమేశ్, ప్రధాన కార్యదర్శి చెల్లోజు నరసింహాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి డీ బాలరాజు, కార్యవర్గ సభ్యులు భాస్కర్, భరత్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టీ శ్రీనివాస్, మనోహర్, అశోక్, కృష్ణంరాజు, సంతోష్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc.
మునిసిపల్ కార్పొరేషన్స్, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును.
డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సమస్యల వలయంలో టేకుమట్ల పాఠశాల

- బురదమయంగా పాఠశాల మైదానం
- చెదలు పట్టిన కిటికీలు.. విరిగిన గేటు
- వంద మంది బాలికలకు ఒక్కటే మూత్రశాల
- మెయిన్‌రోడ్డు వద్ద బాలుర మూత్రవిసర్జన
- బోరు నీరు తాగలేక పెట్రోల్ పంపు వద్దకు విద్యార్థులు

పాఠశాల ముందు నిలిచిన మురుగు నీరు


బోరింగ్ చుట్టూ మురుగు గుంతలు

టేకుమట్ల, ఆగస్టు 4: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు కరువయ్యాయి. ఈ పాఠశాలకు మండలంలోని రాఘవాపూర్, పంగిడిపల్లి, ఆశిరెడ్డిపల్లి, టేకుమట్ల, రామకృష్ణపూర్(టీ), అంకుశాపూర్, సోమనపల్లి, సుబ్బక్కపల్లి, శాంతినగర్, రాఘవారెడ్డిపేట, ఆరెపల్లి నుంచి విద్యార్థులు వస్తుంటారు. మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 100 మంది విద్యార్థినులకు ఒక్కటే మూత్రశాల ఉంది. అంటే అంతమంది వెళ్లాలంటే చాలా టైమ్ పట్టడంతోపాటు వారందరూ ఉపయోగిస్తే ఎంత దుర్వాసన వస్తోందో అర్థం చేసుకోవచ్చు. బాలురకు మూత్రశాలలు లేవు. దీంతో ప్రాథమిక పాఠశాలలోని చిన్న పిల్లలు సైతం టేకుమట్ల– గర్మిళ్లపల్లి ప్రధాన రహదారి వెంట మూత్ర విసర్జన చేస్తున్నారు. ప్రధాన రహదారిలో వాహనాలు వేగంగా వెళ్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పాఠశాల బోరు పక్కనే వరద నీరు నిలిచి ఈగలు, దోమలు పెరుగుతున్నాయి. బోరు వాటర్ తాగలేక చాలామంది విద్యార్థులు పక్కనున్న పెట్రోల్ బంక్‌లోకి వెళ్లి వాటర్ తాగుతున్నారు. పాఠశాల ప్రధాన రహదారి వెంట కూలిన ప్రహరీని కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించి, పాఠశాల ఆవరణలో క్రీడా మైదానం ఏర్పాటు చేసి మొరం పోయించి, చెరువు నీరు రాకుండా నివారించారు. కానీ ప్రస్తుతం వరద నీరు రావడంతో పాఠశాల మైదానమంతా బురదగా మారుతోంది. గత ప్రభుత్వంలో మన ఊరు – మన బడి కార్యక్రమంలో అదనపు తరగతి గదులు, డైనింగ్ హాల్ నిర్మించారు. వాటిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఇటీవల ప్రారంభించారు. కానీ అందులో బెంచీలు లేవని వంట రూమ్ వద్దే పిల్లలకు భోజనం పెట్టగా పిల్లలు చెట్ల కింద, పాఠశాల మైదానంలో కూర్చొని తింటున్నారు. ప్రాథమిక పాఠశాలలకు తరగతి గదులు లేక ప్లైవుడ్‌తో ఒకే గదిని నాలుగు విభజించుకుని, దానికి ఆనుకునే రేకులు వేసి మరో రెండు చేసి చదువు చెబుతున్నారు. కిటికీలు మొత్తం చెదలు తిని పాడైపోగా బడి బయట ఉన్న పొలాల నుంచి దోమలు తరగతి గదుల్లోకి వచ్చి విద్యార్థులను కుడుతున్నాయి. దీంతో పాఠ్యాంశాలపై దృష్టిసారించలేకపోతున్నారు. తలుపులకు తాళం వేసేందుకు కొన్ని రూమ్‌లకు బెడాలు కూడా లేవు. మెయిన్ గేటు విరిగిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

బాత్ రూమ్‌లో పెరిగిన పిచ్చి మొక్కలు

మూత్రం పోసేందుకు మెయిన్ రోడ్డుపైకి పోతానం

పాఠశాలలో మూత్రశాలలు లేవు. మెయిన్ రోడ్డుపైకి పోవాల్సి వస్తోంది. వాహనాలు వేగంగా వస్తున్నాయి. ఎప్పుడేం జరుగుతుందోనని భయమేస్తోంది. పెట్రోల్ బంక్ వద్ద కానీ, కట్టకింద రోడ్డుపై కానీ కుక్కలు గుంపులుగా ఉంటున్నాయి. ఎక్కడ మీద పడి కరుస్తాయో అని భయపడుతున్నం.

- హర్షవర్ధన్, విద్యార్థి

విరిగిన గేటు

ప్రజా సమస్యలపై పోరాడటమే ధ్యేయం

సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్

గణపురం, ఆగస్టు 4: ప్రజా సమస్యలపై పోరాడటమే ధ్యేయమని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ రెండో మండల మహాసభ మండల కార్యదర్శి విజేందర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు సోతుకు ప్రవీణ్‌కుమార్, కొరిమి సుగుణ, తాళ్ల పోషం, భాస్కర్, ఇంజపెల్లి శంకర్, సుధాకర్, సదానందం, కొమురయ్య, జగ్గునాయక్, సాయి, నగేష్, కృష్ణ, నీల, ప్రమీల, రవళి, భారతి పాల్గొన్నారు.

సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలి

మంగపేట, ఆగస్టు 4: పరస్పర బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుకు సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసినట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా గౌరవ సలహాదారుడు గడ్డం శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. ప్రస్తుతం ఉన్న జీవోను సవరించి పరస్పర (మ్యూచువల్) విధానంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సర్వీస్ ప్రొటక్షన్ కల్పించి, బదిలీల ప్రక్రియ నిర్వహించాలని, పదోన్నతులు కల్పించాలని, ఇతర పలు అంశాలను లేఖలో పేర్కొన్నట్లు వివరించారు.

అంగన్‌వాడీలో పాము చూసి పరుగులు

ఆన్‌సాన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రం

మల్హార్, ఆగస్టు 4: మండలంలోని ఆన్‌సాన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలోకి పాము దూరడంతో భయపడి పిల్లలు, ఆయా, అంగన్‌వాడీ టీచర్ భయంతో పరుగులు తీశారు. ఈ ఘటన శనివారం జరగ్గా ఆదివారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఉదయాన్నే కేంద్రం తెరవగా, కొద్దిసేపటి తర్వాత పాము బుసలు వినిపించాయి. అనుమానంతో అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాలు గది లోపల వెతికారు. నాగుపాము కనిపించడంతో భయంతో అందరూ బయటకు పరుగులు పెట్టారు. అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్తుల సహకారంతో భూపాలపల్లిలో పాములు పట్టే రహీమ్‌కు సమాచారం అందించారు. చేరుకొని పామును పట్టి అడవిలో వదిలేశాడు. అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ చెట్లు ఉండడంతో పాములు తిరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ముళ్లకంపను తొలగించాలని కోరుతున్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ములుగు రూరల్, ఆగస్టు 4: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. బండారుపల్లి రోడ్డులోని గిరిజన భవన్ వద్ద 9వ తేదీన ఆదివాసీ జెండాను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. పోడు భూములు, జీవో నంబర్ 3, 5వ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 100శాతం ఆదివాసీలకు రిజర్వేషన్, తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు మంకిడి రవి, మహబూబాబాద్ జిల్లా అధక్షుడు శ్రీను, రాష్ట్ర కార్యదర్శి అన్నవరం రవికాంత్, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలో ఉద్యోగం ఇవ్వాలి

ములుగు రూరల్, ఆగస్టు 4: బండారుపల్లి సర్వే 348లో ప్రభుత్వం ఇచ్చిన భూమిని ప్రభుత్వ అవసరాల కోసం తిరిగి అప్పగించినందున తనకు మెడికల్ కళాశాలలో ఉద్యోగం ఇవ్వాలని కాసిందేవిపేటకు చెందిన కవ్వంపెల్లి అనిల్‌కుమార్ కోరారు. సర్వే 348లో తనకు 10గుంటల భూమి ఉండగా ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ నిర్మాణానికి గత కలెక్టర్ ఆదేశాలతో అప్పగించినట్లు తెలిపారు. నాడు తనకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం మెడికల్ కళాశాల పోస్టుకు దరఖాస్తు చేసుకున్నా తనకు ఉద్యోగం ఇవ్వలేదని, విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

ములుగు రూరల్, ఆగస్టు 4: పశువులను అక్రమంగా తరలిస్తుండగా ఎస్సై సీహెచ్ వెంకటేశ్వర్ రావు ఆదివారం పట్టుకున్నారు. అనుమానాస్పదంగా మూడు వాహనాల్లో 22 పశువులను తాళ్లతో బంధించి తరలిస్తుండగా ములుగులోని వేర్వేరు ప్రదేశాల్లో పట్టుకున్నట్లు తెలిపారు. రవాణా చేస్తున్న వాహనదారులపై కేసులు నమోదు చేసి పశువులను గోశాలకు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆర్ఎంపీలను ప్రభుత్వం ఆదుకోవాలి

గోవిందరావుపేట, ఆగస్టు 4: ఆర్ఎంపీలను ప్రభుత్వం ఆదుకోవాలని మంత్రి సీతక్కకు మండల ఆర్ఎంపీలు ఆదివారం వినతిపత్రం అందించారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో శిక్షణ ఇచ్చి ప్రాధాన్యం కల్పించారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా శిక్షణ ఇవ్వడంతోపాటు ఐఎంఏ దాడులు నిలిపివేయాలని ఆర్ఎంపీ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు బొబ్బ మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జన్నారపు రమేశ్ కోరారు.

రేపు గద్దర్ ప్రథమ వర్ధంతి సభ

కృష్ణకాలనీ, ఆగస్టు 4: ఈనెల 6న జయశంకర్ జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యుడు గాజర్ల అశోక్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుడారు. జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి, ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించనున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి భారత్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జహీర్ అలీ ఖాన్ స్మారక ప్రాంగణం (భారత్ ఫంక్షన్ హాల్)లో స్మారకసభ ప్రారంభమవుతుందని వివరించారు. ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, గౌరవ అతిథిగా ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.

ఫిట్ కమిటీల సెక్రటరీల నియామకం

సంపత్‌కుమార్, ఓసీ-2 గని ఫిట్ సెక్రటరీ

సురేశ్, 6 ఇంక్లైన్ గని ఫిట్ సెక్రటరీ

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 4: భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని ఓసీ–2 గని ఫిట్ సెక్రటరీగా ఏరుగొండ సంపత్ కుమార్, కేటీకే–6 ఇంక్లైన్ గని ఫిట్ సెక్రటరీగా సురేశ్ నియామకమయ్యారు. ఆదివారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కార్యాలయంలో భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో వివిధ గనులకు సంబంధించిన ఫిట్ సెక్రటరీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ యూనియన్ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తూ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నందున వీరిని నియమించినట్లు తెలిపారు. సంపత్ కుమార్ గతంలోనూ ఫిట్ సెక్రటరీగా పనిచేశారని పేర్కొన్నారు. వారిని శాలువా కప్పి అభినందించారు. టీబీజీకేఎస్ నాయకులు గౌరీపతిశర్మ, రఘోత్తంరెడ్డి, బసనపల్లి కుమారస్వామి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

మహదేవపూర్, ఆగస్టు 4 : యువత మత్తు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీఐ రామచంద్రరావు సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు, యువత బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. గంజాయి, గుడుంబా, గుట్కా, ఇతర మత్తు పదార్థాలకు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా పోస్ట్ పెట్టొద్దన్నారు. ఎస్సై పవన్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డుపైనే ఇసుక లారీల పార్కింగ్

రోడ్డుపై నిలిపిన ఇసుక లారీలు

మంగపేట, ఆగస్టు 4: మండలంలోని చుంచుపల్లి ఇసుక క్వారీకి చెందిన లారీలు మెయిన్ రోడ్డుపై ఇష్టారాజ్యంగా నిలపడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు పెద్ద సంఖ్యలో తిరిగే హనుమకొండ – మణుగూరు రోడ్డుపై నిత్యం ఇసుక లారీలను పార్కింగ్ చేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చుంచుపల్లి, పాలాయిగూడెం, కొత్తమల్లూరు ప్రజలు వాపోతున్నారు. ఆదివారం ఓ కారును ఢీకొట్టగా కారు స్వల్పంగా దెబ్బతిన్నది. తృటిలో ప్రమాదం తప్పింది. ఒక్కోసారి అంబులెన్సులు, స్కూల్ బస్సులు కూడా లారీలు అడ్డంగా నిలపడం వల్ల ముందుకు కదలలేని పరిస్థితి ఉంటోందని అంటున్నారు. ఎస్సీ ఆదేశాలు బేఖాతరు చేస్తూ రోడ్లపై నిలుపుతున్న ఇసుక లారీల వ్యవహారంపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

లారీ, టిప్పర్ ఢీ.. ఒకరి మృతి

నుజ్జునుజ్జయిన లారీ, టిప్పర్ ముందుభాగాలు

ఏటూరునాగారం, ఆగస్టు 4: మండలంలోని చిన్నబోయినపల్లి సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి లారీ, టిప్పర్ ఢీకొని ఒకరు మృతిచెందారు. ఏటూరునాగారం ఎస్సై తాజుద్దిన్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగపేట మండలం చుంచుపల్లి ఇసుక క్వారీ నుంచి హనుమకొండ వైపు ఇసుక లోడుతో వెళ్తున్న టిప్పర్ హనుమకొండ వైపు నుంచి ఛత్తీస్‌గఢ్ వైపు మిషనరీ లోడ్‌తో వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ చిర్ర యాకయ్య గౌడ్(35) క్యాబిన్‌లో ఇరుక్కుని అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు మంగపేట మండలం మల్లూరుకు చెందిన వ్యక్తి అని, ఏడాది క్రితమే వివాహమైనట్లు సమాచారం. లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఇక్కడ రోడ్డు సరిగా లేకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇరువైపులా ట్రాఫిక్ జామ్ కావడంతో ఎస్సై సిబ్బందితో చేరుకుని క్లియర్ చేశారు.

బీసీ బాలికల వసతి గృహానికి నూతన భవనం నిర్మించాలి

గణపురం, ఆగస్టు 4: బీసీ బాలికల వసతి గృహానికి నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహం శిథిలావస్థకు చేరుకొని వర్షానికి ఉరుస్తూ స్లాబ్ పెచ్చులు ఊడి పడుతుండగా బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం వసతి గృహాన్ని పరిశీలించి బాలికలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ వసతిగృహంలో 50మందికి పైగా బాలికలు ఉన్నారని, వాసకాలంలో ప్రహరీతోపాటు గదుల గోడలు కూలిపోయాయని, వర్షాలు కురుస్తున్నప్పుడు బిల్డింగ్ షాక్ వస్తోందని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ కన్వీనర్‌గా శ్రీకాంత్

చిట్యాల, ఆగస్టు 3 : సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ మండల కన్వీనర్‌గా పర్లపెల్లి శ్రీకాంత్‌ను నియమించినట్లు సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేఖ విధానాలపై కార్మికులు, కర్షకుల పక్షణా నిలబడి ప్రత్యక్ష పరోక్షంగా పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తనను నమ్మి మండల కన్వీనర్‌గా నియమించిన పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేశ్‌కు విప్లవ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడుతానన్నారు.

వాటర్ ట్యాంక్ కూల్చివేత..

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 4 : భూపాలపల్లి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్‌ను మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. కొన్నేళ్లుగా వాటర్ ట్యాంకులో నీరు నింపకుండా వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది. దీంతో మున్సిపల్ అధికారులు ఆదివారం ఎక్స్‌కవేటర్ సాయంతో కూల్చివేశారు.

భగీరథ కార్మికుల నిరాహార దీక్ష

ఏటూరునాగారం, ఆగస్టు 4: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని మిషన్ భగీరథ రొయ్యూరు సెగ్మెంట్‌లో పనిచేస్తున్న కార్మికులు ఆదివారం సాయంత్రం నిరాహార దీక్ష చేపట్టారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రతి కార్మికుడికి ఐడీ కార్డు అందజేయాలని, రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్మికుడికి డ్యూటీలో ప్రమాదం జరిగితే మెడికల్ బిల్లును చెల్లించాలని కోరారు. కార్మికుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు కాళ్ల రామకృష్ణ, కొండగొర్ల రాజేశ్, దబీర్, లొంక రాజు, ప్రశాంత్, దుర్గారావు, శిశింద్రీ పాల్గొన్నారు. కాగా, సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు హామీ ఇచ్చినట్లు రామకృష్ణ తెలిపారు.

ఏఈఈలకు సన్మానం

చిట్యాల, ఆగస్టు 3 : టీజీపీఎస్సీ ఫలితాల్లో మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్ 2014–15 పదోతరగతి విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు గూడెపు వర్షిత, పుట్టపాక నిరంజన్, బుర్ర వినీల్ భరద్వాజ్ ఏఈఈలుగా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈమేరకు